క్లుప్తంగా

పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పీ


రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్పీ జీవన్‌రెడ్డి

దస్తురాబాద్: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం నిర్మల్ డీఎస్పీ జీవన్‌రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని రేవోజీపేటలో అట్రాసిటీ కేసుపై విచారణ చేపట్టారు. ఆయన వెంట ఎస్సై ప్రభాకర్‌రెడ్డి, సిబ్బంది లక్ష్మణ్, శ్రావణ్, తదితరులు ఉన్నారు.

వారసంతకు వేలం


వేలంలో పాల్గొన్న అధికారులు, నాయకులు

తానూరు: మండల కేంద్రంలో నిర్వహించే వారసంతకు శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో వేలం నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి జాలాంసింగ్ తెలిపారు. రూ.2.50 లక్షలకు తానూరు గ్రామానికి చెందిన ధార్మోడ్ యోగేశ్ సొంతం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విఠల్, ఎంపీవో మోహన్‌సింగ్, నాయకులు పుండలిక్, మాజీ సర్పంచ్ రాములు, ఏఈవో సంఘవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు తైబజార్ వేలం

ఖానాపూర్: పట్టణంలోని దిన, వార సంతలకు సంబంధించిన తైబజార్ వేలం శనివారం నిర్వహించనున్నట్లు కమిషనర్ రత్నాకర్‌రావు తెలిపారు. 2023–24కు సంబంధించిన ఈ వేలం ఉదయం 11 గంటలకు జరుగుతుందన్నారు.

నిత్యావసరాలు అందజేత


సామగ్రి అందజేస్తున్న ఉపాధ్యాయులు

తానూరు: ఇటీవల అనారోగ్యం బారిన పడిన మండలంలోని ఎల్వి జిల్లా పరిషత్ పాఠశాల పూర్వవిద్యార్థులు బాలరాజ్, రాజేశ్వర్‌లకు లక్ష్మణచాంద మండలం పీచర జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిత్తపల్లి నర్సయ్య శుక్రవారం రూ.10 వేల విలువైన నిత్యావసరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్వి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూమన్న, ఉపాధ్యాయులు నర్సయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ


బాధ్యతలు స్వీకరిస్తున్న విజయభాస్కర్‌రెడ్డి

దస్తురాబాద్: దస్తురాబాద్ ఎంపీడీవోగా విజయభాస్కర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వర్తించిన ఎంపీడీవో వెంకటేశ్వర్లు బదిలీపై కడెం వెళ్లగా ఆయన స్థానంలో మెదక్ జిల్లా అల్లాదుర్గాలో విధులు నిర్వర్తిస్తున్న విజయభాస్కర్‌రెడ్డి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఎంపీపీ సింగరి కిషన్, పీఆర్టీయూ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో అనిల్, తదితరులు పాల్గొన్నారు.

కడెం ఎంపీడీవోగా వెంకటేశ్వర్లు

కడెం: కడెం ఎంపీడీవోగా పనిచేసి డెప్యూటేషన్‌పై దస్తురాబాద్‌కు వెళ్లిన వెంకటేశ్వర్లు తిరిగి కడెంకు బదిలీపై వచ్చారు.

సైబర్ నేరాలపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న పోలీసులు

కడెం: మండల కేంద్రంలో శుక్రవారం పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఫోన్‌లో వచ్చే మెసేజీలు, లింకులను క్లిక్ చేయవద్దని, గుర్తు తెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం ఇవ్వకూడదని, ఓటీపీ, ఈమెయిల్, బ్యాంక్ వివరాలతో సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కీర్తన్, సిబ్బంది నరేశ్, సాయి, రవి, తదితరులు పాల్గొన్నారు.

‘ఉపాధి’ జోరు


పొట్టపెల్లిలో ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీలు

- ఊపందుకున్న పనులు
- పనికి వెళుతున్న కూలీలు 2603 మంది
- సంఖ్య మరింత పెరుగుతుందంటున్న అధికారులు

మండల సమాచారం

మొత్తం జీపీలు : 18
గ్రామాలు : 23
జాబ్‌కార్డులు : 9,192
యాక్టీవ్ జాబ్‌కార్డులు : 6,354
ప్రస్తుతం పనికి వస్తున్న కూలీల సంఖ్య: 2,603

లక్ష్మణచాంద: గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద ప్రజలకు అన్నికాలాల్లో ఉపాధి కల్పించి ఆర్థికంగా బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ప్రస్తుతం మండలంలో వ్యవసాయ పనులు లేక కూలీలు ఖాళీగానే ఉంటున్నారు. దీంతో అంతా ఉపాధిహామీ పనులకు వెళ్తుండడంతో పనులు జోరందుకున్నాయి.

మండలంలో ఇలా...

మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో 23 గ్రామాలు ఉన్నాయి. 9,192 జాబ్ కార్డులు ఉండగా ఇందులో యాక్టీవ్ జాబ్‌కార్డులు 6,354 ఉన్నాయి. నాలుగు రోజులుగా రోజుకు 2,529, 2,542, 2603, 2614 చొప్పున కూలీలు ఉపాధిహామీ పనులకు హాజరైనట్లు అధికారులు తెలిపారు. రానున్న రోజుల్లో కూలీల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

అధికారుల చొరవతో...

కొద్దిరోజుల క్రితం వరకు ఉపాధి హామీ పనులకు కూలీలు తక్కువ సంఖ్యలో వచ్చేవారు. దీంతో ఉపాధిహామీ ఏపీవో ప్రమీల, టీఏలు దినేష్, కార్తీక్, నారాయణ నిత్యం గ్రామాల్లోకి వెళ్లి జాబ్‌కార్డు కలిగిన ప్రతిఒక్కరూ పనులకు రావాలని అవగాహన కల్పించారు. దీంతో రోజురోజుకూ కూలీల సంఖ్య పెరుగుతోంది. అత్యధికంగా కూలీలు ఉపాధి హామీ పనులకు వెళ్తున్న మండలాల్లో జిల్లాలోనే లక్ష్మణచాంద ద్వితీయస్థానంలో ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

ఉపాధి లభిస్తోంది



గతంలో వేసవిలో ఎలాంటి పనులు ఉండే వి కావు. కానీ ప్రస్తుతం ఉపాధిహామీ పథ కం ప్రారంభమైన తర్వాత వేసవిలోనూ కూలి పనులు లభిస్తున్నాయి. మా ఇంట్లో నేను, నా భార్య ఇద్దరం కలిసి కూలి పనులకు వెళ్తున్నాం.

– నర్సయ్య, కూలీ, పొట్టపెల్లి

వేసవి అలవెన్సులు ఇవ్వాలి



గతంలో వేసవిలో ఉపాధిహామీ పనులకు వెళ్లిన వారికి అదనంగా 30 శాతం అలవెన్సులు ఇచ్చేవారు. కానీ ఈసారి అవి లేవంటున్నారు. ఈసారి కూడా వేసవి అలవెన్సులు ఇచ్చి కూలీలను ఆర్థికంగా ఆదుకోవాలి.

– శ్రీనివాస్, కూలీ, పొట్టపెల్లి

సద్వినియోగం చేసుకోవాలి



జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ప్రస్తుతం మండలంలో 2,603 మంది కూలీలు ఉపాధి పనులకు వస్తున్నారు. రానున్న రోజుల్లో కూలీల సంఖ్య మరింత పెంచేందుకు మరిన్ని చర్యలు తీసుకుంటాం.

– ప్రమీల, ఏపీవో

పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలి


లోకల్ వెల్మల్‌లో మాట్లాడుతున్న జ్యోతి


వివరాలు తెలుసుకుంటున్న ప్రత్యేకాధికారి


రాగిజావ తయారు చేస్తున్న టీచర్లు

లక్ష్మణచాంద: అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి అన్నారు. సోన్ మండలంలోని లోకల్ వెల్మల్‌లో పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యవతి పాల్గొన్నారు.

పోషణ్ పక్వాడపై అవగాహన

తానూరు: మండలంలోని బామ్ని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ్ పక్వాడ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనిత మాట్లాడుతూ పిల్లలకు పాలు, గుడ్లు, పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, మాంసం, పప్పుదినుసులు లాంటి బలవర్ధకమైన ఆహారం అందించాలని పోషకులకు సూచించారు. గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు గంగామణి, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందించాలి

కుంటాల: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు, మహిళలకు పౌష్టికాహారం అందించాలని ప్రత్యేకాధికారి సుదర్శన్ అన్నారు. శుక్రవారం కుంటాలలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం నర్సరీతో పాటు ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న మన ఊరు–మన బడి నిర్మాణ పనులు పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజబాపు ఉన్నారు.

పోషణ్ పక్వాడ విజయవంతం చేయాలి

ఖానాపూర్: గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నిర్మూలించేందుకు చేపట్టిన పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నిర్మల అన్నారు. శుక్రవారం పట్టణంలోని బర్కత్‌పుర అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్లకు అవగాహన కల్పించారు. చిరుధాన్యాలతో చేసుకునే వంటలు, తదితర విషయాలపై వివరించారు. రాగిజావ తయారు చేసి పంపిణీ చేశారు. అంగన్‌వాడీ టీచర్ వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఖానాపూర్: ఏప్రిల్‌లో నిర్వహించ తలపెట్టిన లంబాడీల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని లంబాడా హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) నిజామాబాద్ జిల్లా కోఆర్డినేటర్ జాదవ్ అశోక్‌నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా ముఖ్యనాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు బానావత్ గోవింద్, సూర్యకాంత్, రోహిదాస్, దూదిరాం, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ సాహితీ బ్రహ్మోత్సవాల కార్యదర్శిగా శంకర్


కారం శంకర్

నిర్మల్‌టౌన్: ప్రపంచ సాహితీ బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి అంతర్జాతీయ కార్యదర్శిగా నిర్మల్‌కు చెందిన ప్రముఖ కవి కారం శంకర్‌ను నియమించినట్లు ప్రపంచ తెలుగు సాహిత్య సాంస్కృతిక అకాడమీ చైర్మన్ డాక్టర్ కత్తిమాండ ప్రతాప్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో ఏప్రిల్ 9, 10 తేదీల్లో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. శంకర్‌ను పలువురు కవులు, సాహితీ వేత్తలు ప్రశంసించారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ


పనులు ప్రారంభిస్తున్న రఘునందన్‌రెడ్డి

లక్ష్మణచాంద: మండలంలోని కనకాపూర్ దుర్గామాత ఆలయ అభివృద్ధి పనులకు శుక్రవారం డీసీసీబీ వైస్ చైర్మన్ ఎర్ర రఘునందన్‌రెడ్డి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. రూ.16.50 లక్షల నిధులు మంజూరుకాగా సీసీ ఫ్లోరింగ్‌తో పాటు ఇతర అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కల్యాణరెడ్డి, సర్పంచ్ సుక్కు రాజవ్వ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వెంకటరాజు, మాజీ సర్పంచ్ రాజేందర్, దేవాదాయ శాఖ ఏఈ గోపాలకృష్ణ, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు ఓబీసీ మోర్చా కార్యవర్గ సమావేశం

నిర్మల్‌చైన్‌గేట్: బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా సర్వసభ్య సమావేశం శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దడిగ భోజన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి, జోనల్ ఇన్‌చార్జి సంజయ్ ఘనటే, జిల్లా ఇన్‌చార్జి మాదాసు స్వామి, రాష్ట్ర అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్, బీజేపీ నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసమ్మె రాజు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ఓబీసీ మోర్చా జిల్లా కమిటీ నాయకులు, అన్ని మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు హాజరుకావాలని ఆయన కోరారు.

కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలి


ప్రారంభిస్తున్న ఎంపీటీసీ సభ్యురాలు ఇంద్ర

లోకేశ్వరం : కంటి వెలుగు వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు సందీప్ అన్నారు. శుక్రవారం మండలంలోని అబ్దుల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఎంపీటీసీ సభ్యురాలు తోట ఇంద్ర ప్రారంభించారు. ఈకార్యక్రమంలో నాయకులు గంగాధర్, రాజారెడ్డి, మహేందర్, రాజు, భోజన్న, తదితరులు పాల్గొన్నారు.

ముధోల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ శ్వేత రవికిరణ్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని తరోడాలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

మహా అన్నదానం


అన్నదానం చేస్తున్న వీడీసీ సభ్యులు

సారంగాపూర్: మండలంలోని జామ్ పట్టాభి రామాలయంలో శ్రీరామనవమిని పురస్కరించుకుని శుక్రవారం వీడీసీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ సభ్యులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మహాజన సభ

ఖానాపూర్: మండలంలోని సత్తనపల్లి సహకార సంఘంలో శుక్రవారం నిర్వహించిన మహాజన సభ సాదాసీదాగా జరిగింది. చైర్మన్ ఆమంద శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీఈఓ తుఫాన్ శ్రీనివాస్, డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు బత్తుల నారాయణ, బలస్తు చిన్న రాజన్న, పాదం శంకర్ మాట్లాడుతూ రైతులు లేకుండా మహాజన సభ నిర్వహించడం సరికాదన్నారు. 2020–21 ఆడిట్‌లో సస్పెన్స్ సాలరీ డబ్బుల గురించి ప్రశ్నించారు. పలు నిధుల వినియోగం, తదితర వివరాలపై చర్చించారు. డైరెక్టర్ బేతి రఘుపతిగౌడ్, గొడిసెల రాజన్న, రైతులు పాల్గొన్నారు.

ఇంటింటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి

- ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

కుభీర్: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంటింటికీ చేరాయని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన కుభీర్‌లో శుక్రవారం బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో అమలవుతున్న పథకాలు దేశంలో మరెక్కడా లేవన్నారు. అందుకే మహారాష్ట్ర, కర్ణాటక ప్రజలు బీఆర్‌ఎస్‌ను ఆదరిస్తున్నారన్నారు. సొంతంగా స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకునే వారికి రూ.3 లక్షల పథకం త్వరలోనే అమలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, మండల అధ్యక్షుడు అనిల్, ఉపాధ్యక్షుడు మోహినొద్దీన్, మాజీ జెడ్పీటీసీ చవాన్ శంకర్, పీఏసీఎస్ చైర్మన్ గంగాచరణ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలందించాలి

కుంటాల: వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కుంటాలలో ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆప్క గజ్జారాం యాదవ్, సర్పంచ్ సమత, ఎస్సై సాయి కిరణ్, కంటోన్మెంట్ మాజీ సూపరింటెండెంట్ గజ్జారాం, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ దత్తాత్రి, నిర్వాహకులు హరిప్రసాద్, రాము, కుర్ర నవీన్, తదితరులు పాల్గొన్నారు.

జగదాంబదేవి ఆలయ వార్షికోత్సవం


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

పెంబి: మండలంలోని తాటిగూడలో జగదాంబదేవి ఆలయ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జగదాంబ దేవి ఆలయ అభివృద్ధికి రూ.2లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుప్పాల శంకర్, సర్పంచులు తానాజీ, మహేందర్, నాయకులు విలాస్, రూప్‌సింగ్, విక్రమ్‌నాయక్, శ్రీను, టికాజీ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ముత్యాల తలంబ్రాలు అందజేత


ముత్యాల తలంబ్రాలు అందజేస్తున్న సభ్యులు

ఖానాపూర్: పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి తదితర విషయాలపై ఎమ్మెల్యేతో చర్చించారు. అనంతరం శ్రీరామనవమి సందర్భంగా ముత్యాల తలంబ్రాలను అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు అల్లాడి వెంకటేశ్వర్లు, సతీష్ రావు దేశ్‌పాండే, లాండేరి కిషన్, అయిందల జనార్దన్, రాచమల్ల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పక్షి జాతులను కాపాడుకోవాలి


అవగాహన కల్పిస్తున్న వెంకటేశ్

సారంగపూర్: అంతరించిపోతున్న పక్షి జాతులను కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని ప్రకృతి ప్రేమికులు జక్కుల వెంకటేశ్, సేరె రమణ అన్నారు. శుక్రవారం జామ్ సాంఘిక సంక్షేమశాఖ బాలికల గురుకుల విద్యాలయంలో ‘ప్రకృతితో స్నేహం–పక్షులకు సాయం’ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంతరించి పోతున్న పక్షి జాతులు, ఇందుకు గల కారణాలను విద్యార్థులకు వివరించారు. ప్రస్తుతం వేసవి కాలంలో పక్షులకు తాగేందుకు నీరు లభ్యంకాక, తినడానికి తిండి గింజలు దొరక్క అనేక అలమటిస్తాయన్నారు. వాటిని రక్షించుకునేందుకు ఈ వేసవిలో తిండిగింజలు, ఆరుబయట నీటిని ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమాకళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

నిర్భయంగా పరీక్షలకు హాజరుకావాలి


ఉపాధ్యాయులతో పదవ తరగతి విద్యార్థులు

లక్ష్మణచాంద: పదో తరగతి విద్యార్థులు నిర్భయంగా పరీక్షలకు హాజరుకావాలని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసమూర్తి అన్నారు. శుక్రవారం సోన్ మండలంలోని న్యూవెల్మల్–బొప్పారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ అంకం జ్ఞానేశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

‘లీకేజీ’ బాధ్యులపై చర్యలు తీసుకోవాలి


దీక్షలో పాల్గొన్న బీఎస్పీ నాయకులు

ముధోల్: టీఎస్‌పీఎస్సీ గ్రూప్–1 పేపర్ లీకేజీపై సీబీఐచే విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమీపంలో బీఎస్పీ నాయకులు నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి జగ్మె దేవిదాస్, అధ్యక్షుడు రవికుమార్, ఉపాధ్యక్షులు మధుకర్, సునీల్, రాజు, తదితరులు పాల్గొన్నారు.